www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 20 ఏప్రిల్ 2025



అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మండపేట ఫైర్ ఆఫీసర్ హనుమంతరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగాశనివారం కపిలేశ్వరపురం ఎల్ వి.ప్రసాద్ ఐ హాస్పిటల్ వద్ద ఆసుపత్రి సిబ్బందికి, పేషెంట్లకు, ప్రజలకు, నిర్వహించిన అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రం అధికారి హనుమంతరావు అగ్ని ప్రమాదాల పై వివరించి డెమో ప్రదర్శన నిర్వహించారు. (కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, గ్రామప్రజలు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న హనుమంతరావు

డ్రోన్లతో సాగు లాభదాయకం

కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

వివిధ పంటల సాగులో డ్రోన్ల వినియోగం ఎంతో లాభదాయకమని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీ వినియోగంపై రైతు గ్రూపు కన్వీనర్లకు, బ్యాంకర్లకు, వ్యవ సాయ అధికారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో డ్రోన్ సాంకేతికత కంపెనీ డ్రాగో సిఇఒ రవికుమార్ వేయింగ్ సిఇఒ సుదీర్ కుమార్లు పాల్గొని రైతు లకు డ్రోన్ల విని యోగంపై పూర్తిస్థాయిలో అవగా హనను పెంపొందించారన్నారు. ఒక ఎకరాకు మందును పిచికారి చేసేందుకు రూ.400 ఖర్చవుతుందని, మాన్యువల్ గా అయితే రూ.1500 ఖర్చవు తుందన్నారు.డ్రోన్ ద్వారా క్రిమిసంహారక మందుల ను వెదజల్లడం సులభతరంగా ఉంటుందన్నారు. ఒక ఎకరాకు మందును వెదజల్లేందుకు ఐదు నిమిషాల వరకు సమయం పడుతుందని, ఒక రోజుకు 15 ఎకరాలలో మందును పిచికారీ చేయొచ్చని తెలిపారు. డ్రోన్ ద్వారా స్ప్రే చేయడం వలన నీటి వినియోగం తక్కువగా ఉంటుందని, అలాగే వరి క్షేత్రం మొత్తం సమానంగా మందును వెదజల్లడంతో మందు వృథా కాకుండా, సమయం కూడా చాలా తక్కువ పడుతుందన్నారు. రైతుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం, ప్రయోజనం చేకూరతా యన్నారు. జిల్లా వ్యాప్తంగా 35 రైతు గ్రూపులు డ్రోన్ టెక్నాలజీ వినియోగంపై మక్కువ చూపుతున్నారని తెలిపారు. ఈ రెండు కంపెనీల డ్రోన్లు కొనుగోలు నిమిత్తం ఒక్కొక్క డ్రోన్ ఖరీదు రూ. 9. 80 లక్షలు కాగా రైతుకు 80 శాతం సబ్సిడీతో డ్రోన్ వస్తుందని అయితే రైతు గ్రూపులు ముందుగా 50 శాతాన్ని రూ.4.90 లక్షలు బ్యాం కులో గ్రూప్ పేరిట డిపాజిట్ చేయాలని, బ్యాంకు రుణం సబ్సిడీ మంజూరైన పిదప గ్రూపునకు డిపాజిట్ లో రూ.2.90 లక్షలు మరలా తిరిగి వస్తుందని మిగిలిన సొమ్ము రూ.2లక్షలు మూడు సంవత్సరాలు పాటు నామమాత్రపు వడ్డీతో త్రైమాసిక వాయిదాలలో తిరిగి చెల్లించాలని ఆయన సూచించారు.మే 31 నాటికి డ్రోన్ గ్రూపులకు అందిస్తారన్నారు. డ్రోన్ వినియోగం నెమ్మదిగా వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు నాంది పలికిందని దీని వినియోగం రోజురోజుకు పెరుగుతోందన్నారు. కొబ్బరి తోటలు విద్యుత్ వైర్లు ఉన్నచోట డ్రోన్ వినియోగంలో అనుస రించాల్సిన వ్యూహాలపై సాంకేతిక నిపుణులు సూచనలు పరిగణనలో తీసుకోవాలన్నారు. ప్లేన్ ఏరియాలో అయితే నూటికి నూరు శాతం పిచికారీ సులభతరంగా ఉంటుందన్నారు. ఇటీవల కాలంలో ఉద్యాన ఆక్వా రంగాలలో కూడా ఈ టెక్నాలజీ లాభదాయకంగా మారింద న్నారు. రైతు గ్రూపులకు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కేశవవర్మ రుణ మంజూరు విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని, కంపెనీల ప్రతినిధులు రైతులకు విహంగ సాంకేతికత డ్రోన్ ఫ్లయింగ్ ఆపరేటింగ్ అంశాలపై అవగాహన పెంపొందిస్తారన్నారు. అత్యున్నత నాణ్యత ప్రమాణాల తో ఈ యొక్క డ్రోన్లు రూపొందించడం జరిగిం దని వ్యవసాయ అవస రాలకు అద్భుతమైన స్థిరత్వాన్ని అందిస్తాయన్నారు. స్థానికంగా సర్వీసింగ్ పాయింట్ లు కూడా ఉన్నాయన్నారు. జిపిఎస్ తో అనుసం ధానమైన డ్రోన్ కచ్చితమైన లక్ష్యంగా విధించిన పిచికారిని అందిస్తుందన్నారు. రైతులు పురుగుమందులు రసాయనాలను అవసరమైన ప్రాంతాలలో సులభంగా పిచికారి చేయగలు గుతారన్నారు. ఇవి సమయాన్ని వధా వ్యయాన్ని తగ్గించడంతో పాటు ఇన్పుట్స్ పై డబ్బును ఆదా చేయ డంలో సహాయపడ తాయన్నారు. సరాసరి ఖచ్చితమైన పిచికారి చేయడం వల్ల రసాయనాలపై ఖర్చులు 30 శాతం వరకు మాన్యువల్ గా కంటే ఆదా చేయవచ్చునన్నారు. తదనుగుణంగా ఖర్చులు తగ్గి పంటల ఉత్పత్తి మెరుగుపడి రైతులకు ఈ డ్రోన్లు లాభదాయకతను గణనీయంగా పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ జిల్లా మేనేజర్ వైయస్. స్వామినాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు తదితరులు పాల్గొన్నారు.



అవగాహనా కార్యక్రమంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

నాబార్డ్ రుణ ప్రణాళిక విడుదల

2025 -26 ఆర్థిక సంవత్సరానికి జిల్లా కు సంబంధించి నాబార్డ్ రుణ ప్రణాళికను స్థానిక కలెక్టరేట్ నందు శనివారం కలెక్టర్ ఆర్ .మహేష్ కుమార్ విడుదల చేశారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో బ్యాంకుల ద్వారా రూ.13508.04 కోట్లు రుణ సదుపాయాల అవకాశాలతో కూడిన రుణ ప్రణాళికను రూపొందించారన్నారు. వ్యవసాయ పంట రుణాలకు రూ.5748 .52 కోట్లు, సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల కొరకు రూ.5091. 28 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. మిగతా రుణాలను విద్య, గృహ, సంప్రదాయ శక్తి వనరుల తదితర రంగాలకు కేటా యించనట్లు నాబార్డ్ డిడియం, డాక్టర్ వైయస్.నాయుడు తెలిపారు. ఈ కార్యక్రంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్, ఇతర బ్యాంకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలకం

ప్రజాశక్తి - అంబాజీపేట

నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని మాజీ ఎంఎల్సి ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐవి) పేర్కొన్నారు. హైస్కూల్ హెచ్ఎం సాయిరాం అధ్యక్షతన శనివారం జరిగిన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో 36 ఏళ్ల పాటు విశిష్ట సేవలందించి ఉద్యోగ విరమణ చేస్తున్న బొక్కా వెంకటేశ్వరరావు, మహాలక్ష్మి దంపతులకు శాలువా కప్పి జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్సి ఐవి మాట్లాడుతూ విధి నిర్వహణలో సేవలందించిన వారికి ప్రజలలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. వారు శేష జీవితాన్ని సమాజ సేవ కి అంకితం చేయాలన్నారు. ఈ సన్మాన కార్యక్రమ ంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి, సుబ్బారావు, రాష్ట్ర బిసి శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, అరిగెల బలరామమూర్తి, విత్తనాల ఇంద్రశేఖర్, హైస్కూల్ విద్యా కమిటీ ఛైర్మన్ పితాని త్రిమూర్తులు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంటివి.సుబ్బారావు, జిల్లా ఎస్టియు ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరావు, యుటిఎఫ్ అసోసి యేట్ అధ్యక్షులు జివి.రమణ, ఎంఇఒలు కె వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, విత్తనాల ఇంద్రశేఖర్, కొర్లపాటి గోపి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్సి ఐవి

ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఆయుష్మాన్ భారత్లో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రతతో పాటు, వేతనాలు సక్రమం గా అందించేలా చర్యలు చేపట్టాలని ఎపి మిడ్ లెవెల్ హైల్త్ ప్రొవైడర్స్ అండ్ కమ్యునిటీ హైల్త్ ఆఫీసర్స్ జిల్లా అసోసియేషన్ డిమాండ్ చేసింది. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల పరిధిలోని స్థానిక జిల్లా కార్యాలయాల ప్రాంగణంలోని డిఎంహెచ్ఒ కార్యాలయం ఎదుట రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం జిల్లా అధ్యక్షురాలు పి మమత జ్యోతి ఆధ్వర్యంలో తమ డిమాండ్ల సాధనకు ఒక రోజు నిరసన అందోళన చేపట్టారు. మమత జ్యోతి మాట్లాడుతూ ఆరోగ్య శాఖలో గత ఆరు ఏళ్లుగా మిడ్ లెవెల్ హైల్త్ ప్రొవైడర్స్గా, కమ్యునిటీ హైల్త్ ఆఫీసర్లగా విధులు నిర్వహిస్తున్నామని అన్నారు. తమకు ఉద్యోగ భద్రతతో పాటు దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం అమ లు చేయాలని, జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ అమలు చేయాలని, ప్రొబేషన్ పూర్తయిన వారిని రెగ్యులర్ చేయాలని, పిఎఫ్, ఇఎస్ఐ వర్తింప చేయాల న్నారు.. ఆరోగ్య కేంద్రాల అద్దె బకాయిలను చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. నిరసన శిబిరాన్ని సందర్శించిన అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాదుర్, ప్రభుత్వ విప్, స్థానిక ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు లకు తమ న్యాయమైన డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. వీరి డిమాండ్లను విన్న ఇరువురు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీనిచ్చారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఉద్యోగులు హెచ్చరించారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. సాయి శంకర్, జిల్లా కార్యదర్శి కె.సాయితేజ, ఉపా ధ్యక్షుడు టి.రంగారావు, శ్రీ రామ్, శివ, హిమజలతో పాటు జిల్లా వ్యాప్తంగా వచ్చిన మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.



ఎంపీ, ఎంఎల్ఎకు వినతిపత్రం ఇస్తున్న ఎంఎల్ హెచ్పి, సిహెచ్ఒలు

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఐ.మాణిక్యం, పి.వెంకటలక్ష్మి అన్నారు. మాచర, నిడసన మెట్ట గ్రామాల్లో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎ గజలక్ష్మి ఆదేశాల మేరకు శనివారం నిర్వహించిన పోషన్ పక్వాడ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం లోపం ఉన్న పిల్లలకు అధిక శక్తినిచ్చే ఆహార పదార్థాలు, చౌకగా లభించే ఆహార పదార్థాలు, తదితర అంశాల గురించి తల్లులకు పలు అంశాలను వివరించారు. పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా ఈనెల 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు బాలింతలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, చిన్నారులు, పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రపై అవగాహన

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్రపై శనివారం అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం: ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ సురక్షిత పద్ధతుల్లో రెడ్యూస్, రియూజు, రీసైక్లింగ్ పద్ధతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని దీనిలో భాగంగా ఈ మూడో శనివారం ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ రీసైక్లింగ్ విధానాలపై అవగాహనను పెంపొందిస్తున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం స్థానిక గడియారపు స్తంభం సెంటర్ వద్ద పురపాలక సంఘ ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ ఇతివృత్తంతో చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవగాహనా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంఎల్ఎ అయితా బత్తుల ఆనందరావు మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకొని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను వాహనాల ద్వారా మున్సిపల్ అధికారులు తరలించి ఇకపై డిస్పోజల్ చేస్తారన్నారు..అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఒ కె.మాధవి, ఎంఎల్సి కె..సూర్యనారాయణ రావు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మున్సిపల్ కమిషనర్ కెవివిఆర్.రాజు తదిత రులు పాల్గొన్నారు.**రామచంద్రపురం:** పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని వెంకటాయపాలెం గ్రామ సర్పంచ్ యల్లమెల్లి సతీష్ కుమారి అన్నారు. వెంకటాయపాలెం గ్రామంలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొని వ్యర్థ పదార్థాలు వల్ల ఆరోగ్యానికి, పర్యావరణానికి కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. మానవహారం- ఏర్పాటుచేసి ప్రతిజ్ఞ చేయింఛారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ, విఆర్ఒ మాధవస్వామి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్స్, శానిటరీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. **కె.గంగవరం:** స్థానిక జడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పరిశుభ్రత, స్వచ్ఛ ఆంధ్రపై నినాదాలు చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద మానవహారం ఏర్పాటుచేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటి వెంకట నరసమ్మ, వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి సాయిరాం ఇన్ఛార్జి ప్రధానోపాధ్యాయుడు పివి.బ్రహ్మానందం, ఎంఇఒలు అలజంగి నాగరాజు, సిహెచ్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. **అల్లవరం:** బోడసకుర్రు గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన " స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు . ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి బియస్ఎస్.కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఈ - వేస్ట్, తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కల్పించారు. కార్యమంలో చింతా శ్రీనివాస్, అడపా శ్రీనివాస్, ముత్యాల బాబీ, శ్రీ దొమ్మేటి రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శి బి ఆదిశంకరం, విఆర్ఒ చిట్టిబాబు, ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** ఈ-వేస్ట్ పర్యావరణానికి పెనుముప్పు కలగనుందని, శాస్త్రవేత్తల సూచనలు అందడంతో వాటిని తొలగించేందుకు సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన సందేశాన్ని అందిపుచ్చుకొని స్వచ్ఛాంధ్రప్రదేశ్ వైపు పయనిద్దామని కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్, జిల్లా ప్రత్యేక అధికారి, డాక్టర్ ఎన్టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ సిఇఒ పాతంశెట్టి రావి సుభాష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద నిర్వహించిన కార్యక్రమాన్ని వారు సందర్శించారు. కార్యక్రమంలో కొత్తపేట ఆర్డిఒ పి..శ్రీకర్, డిపిఒ డి.శాంతలక్ష్మి, డిఎల్పిఒ ఎస్టివి.రాజేశ్వరరావు, సర్పంచ్ ఎన్.లావణ్య, ఎంపిడిఒ ఎ.రాజు, తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబు, కార్యదర్శి కె.మోక్షంజలి, డిపిఆర్సి సిబ్బంది పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం :** కూనవరం పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి అధ్యక్షతన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి, గామస్తులతో చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. మన నివాస పరిసరాలలో మనం వినియోగించిన తర్వాత పనికిరాని వ్యర్థాలుగా మారిన ఎలక్ట్రానిక్ వేస్ట్ పరికరాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని వాటిని వేస్ట్ యార్డ్ కు తరలించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఇన్ఛార్జి డిఎల్పిఒ, ఎంపిడిఒ ఎ.రాజు, తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబు పిలుపునిచ్చారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ సరోజినీ కుమారి, ఆర్డబ్ల్యుఎస్ ఎఇ పి.పద్మ, గృహ నిర్మాణ శాఖ ఎఇ డి.శ్రీనివాస్, మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం సుధా, పరిపాలన అధికారి వి.రామ స్వరూప్ సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామంలో వ్యర్థాల సేకరణ, తొలగింపు కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో మంత్రిత్వ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్ వాడీ సిబ్బంది మరియు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.. **అమలాపురం రూరల్:** కామనగరువు పంచాయతీ బలయోగికాలని పరిధిలో శనివారం జరిగిన స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కుంచె దుర్గ, కార్యదర్శి సూరపరాజు, ఆర్డబ్ల్యుఎస్ ఎఇ చిన్నబాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.అన్నపూర్ణేశ్వరి, జెఎబిసి. ఆదినారాయణ, అంగన్వాడీ, కార్యకర్తలు, హెల్త్, డ్వాక్రా, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అమలాపురంలో జరిగిన కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, ఎంఎల్ఎ, ఇతర ఉన్నతాధికారులు



కె.గంగవరంలో నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర ర్యాలీ



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న వెంకటాయపాలెం సర్పంచ్ యల్లమెల్లి సతీష్ కుమారి



ఉప్పలగుప్తం మండలం కూనవరంలో ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచ్ ఈశ్వరి తదితరులు




ఆలమూరులో మాట్లాడుతున్న ఎన్టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ సిఇఒ రావి సుభాష్



అమలాపురం రూరల్ మండలం కామనగరువులో ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచ్ తదితరులు

కార్టూ'నిజం'



ఢిల్లీలో మూడ్రోజులుంటే జబ్బు ఖాయం: గడ్కరీ

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి - ఆలమూరు

సందిపూడి ఎంపిపి పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు హెచ్ఎం నాగులకొండ శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగం గా విద్యార్థులకు గ్రాడ్యుయే షన్ డే నిర్వహించారు. అదే విధంగా ప్రతి తరగతిలోనూ ప్రతిభ కన బరిచిన ప్రథమ, ద్వితీయ ర్యాంక్ విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్లను ఎస్ఎంసి సభ్యులు, వారి తల్లిదండ్రుల ద్వారా అంద జేశారు. అలాగే విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకన్నాయి. అలాగే విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతి పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు బొంతు లోకేష్, ఎస్ఎం సి సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు

ఆపదలో ఉన్న నాయకులకు అండగా ఉంటాం

ప్రజాశక్తి - అంబాజీపేట

ఆపదలో ఉన్న కూటమి నాయకు లకు అండగా ఉంటామని పి.గన్న వరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నా రు. ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాదులో చికిత్స పొందుతున్న కె.పెదపూడి కి చెందిన టిడిపి సీనియర్ నాయకులు గుంటూరి మురళి కృష్ణంరాజు ను ఎంఎల్ఎ గిడ్డి శనివారం కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆరోగ్య వంతంగా ఉండాలని ఆకాంక్షించారు.ఆయన వెంట కెవెన్.రియాజ్, నాయకులు ఉన్నారు.



కృష్ణంరాజును పరామర్శిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి

వాడపల్లికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం యాత్రికులు పోటెత్తారు. యాత్రికుల రద్దీ రాత్రి 9 గంటల వరకు కొనసాగింది. యాత్రికులకు ప్రసాద వితరణ, అన్నదానం చేశారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్రావు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి పర్యవేక్షిం చారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఎస్ఐ ఎస్. రాము బందోబస్తు ఏర్పాటు చేశారు.

పల్లంకుర్రులో సబ్స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండల పరిధిలోని పల్లంకూరు గ్రామంలో శనివారం రూ.3.83 కోట్ల నిధులతో నిర్మించే 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్కు ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, ఎంపీ గంటి హరీష్ భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన విద్యుత్తును అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అనేక విద్యుత్ స్టేషన్ల నిర్మాణాలను చేపట్టిందని అందులో భాగంగా ముమ్మిడివరం నియోజకవర్గానికి ఐదు విద్యుత్ సబ్ స్టేషన్ల మంజూరయ్యాయని అన్నారు. దీనిలో భాగంగా కాట్రేనికోన మండలం పల్లంకుర్రు గ్రామంలో 33/11 కెవి సబ్ స్టేషన్ మంజూరైందన్నారు. ఎంపీ హరీష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏడుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, నాగిడి నాగేశ్వరరావు, నడింపల్లి సుబ్బరాజు, ఇసుక పట్ల వెంకటేశ్వరరావు, దాట్ల పవన్, పిఎస్ఎన్.రాజు, ఎస్వివిఎస్.వర్మ, దాట్ల పథ్వీరాజ్, దండుప్రోలు సత్యం, సంఘాని వెంకటేష్, సర్పంచ్ నాతి అలివేణి, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మారుమూల ప్రాంతాలకు విద్యుత్ సరఫరా

ముమ్మిడివరం: మారుమూల ప్రాంతాలకు సైతం మెరుగైన విద్యుత్ సౌకర్యాలను కల్పించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక మట్టాడి పాలెం గ్రామంలో సుమారు రూ.2.92 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శనివారం స్థానిక ఎంఎల్ఎ సుబ్బరాజు, ఎంపీ హరీష్ భూమి పూజ చేశారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎస్. రాజ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టెక్నికల్ అండ్ కన్స్ట్రక్షన్ వై.విజయానంద్, అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రాంబాబు, ముమ్మిడివరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి.శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కన్స్ట్రక్షన్ ఎం.చంద్ర శేఖర్ కుమార్, ఎఇ కె.శివ చంద్రశంకర్, నగర పంచాయతీ ఎఇ పివి. సుధాకర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



పల్లంకుర్రులో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ సుబ్బరాజు, ఎంపీ హరీష్

పాలకుల తీరు... ప్రజలు బేజారు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలో టిడిపి నాయకత్వంలోని కూటమి పాలకుల తీరుపై ప్రజలను ఆందోళన కల్గిస్తుంది. వక్ఫ్ సవరణ బిల్లుకు గత వారంలో పార్లమెంటులో ఆమోదం లభించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ముస్లిం సంఘాలు, అభ్యుదయవాదులు, ప్రజా సంఘాలు దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలను జిల్లాలోనూ ఈ వారం కొనసాగాయి. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సభలు, సమావేశాలతో పాటు నిరసన ర్యాలీలతో ఆందోళనలు మిన్నంటాయి. జిల్లా కేంద్రాలైన రాజమహేంద్రవరం, కాకినాడ పట్టణాలలో చేపట్టిన నిరసన ర్యాలీలలో ప్రజలు, యువత పాల్గొని తమ మద్దతు తెలిపారు. తాజా నిర్ణయంతో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలపై జరుగుతున్న దాడులు మరోసారి చర్చనీయాంశం అయ్యాయి. ప్రజల మధ్య ఐక్యత మధ్య చిచ్చుపెట్టే ఇటువంటి నిర్ణయాలను కూటమిలో భాగస్వామ పార్టీలైన టిడిపి, జనసేన పార్టీలు సైతం వ్యతిరేకిం చకపోవటం కలవరానికి గురిచేస్తోంది. గత వారంలో పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతి నేపథ్యంలో క్రైస్తవ సంఘాలు ఆందోళన బాట పట్టిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో పోలీసులు విచారణ పూర్తి చేసి ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారంటూ తేల్చిచెప్పారు. అయితే ఇప్పటికీ పాస్టర్ మృతిపై క్రైస్తవ సంఘాలలో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. టిడిపి ప్రభుత్వం సమగ్ర విచారణ జరపలేదనే అభిప్రాయం నెలకొంది. వరుస ఘటనల నేపథ్యంలో టిడిపి, జనసేన పార్టీలలో ముస్లిం, క్రైస్తవ నాయకులు, కార్యకర్తలలోనూ ఆలోచన మొదలైంది. భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతోంది. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి ఆయా వర్గాలకు జవాబుదారీగా ఉండటంతో పాటు ప్రజల ఐక్యత పరిరక్షించేందుకు కృషి చేయాల్సి ఉంది.

'కందుకూరి'కి దక్కని చోటు

సంఘ సంస్కర్త, విద్యావేత్త కందుకూరి వీరేశలింగంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించటం సాహితీవేత్తలతో పాటు సామాన్యులను సైతం కలవరానికి గురి చేస్తోంది. కవులకు, కళాకారులకు పుట్టినిల్లైన రాజమహేంద్రవరం సాంస్కృతిక రాజధానిగా పేరుగాంచింది. ఈ ప్రాంతం నుంచి కందుకూరి వీరేశలింగం తన యావదాస్తిని ప్రజల కోసం ధార పోశారు. ఆయన స్థాపించిన విద్యా సంస్థలలో నేటికీ లక్షలాది మంది విద్యార్థులు విద్యనభ్యసి స్తున్నారు. సమాజ పురోభవృద్ధి కోసం ఆనాటి మూఢా చారాలపై సంస్కరణోధ్యమ ఖడ్గధారిగా పేరుగాం చారు. అటువంటి వీరేశలిగం పంతులు పట్ల టిడిపి అనుసరి స్తున్నతీరు విమర్శలకు దారి తీస్తోంది. రాజమహేంద్రవరం వద్ద కోటిపల్లి బస్టాండ్ సర్కిల్‌లో గతంలో కందుకూరి విగ్రహాన్ని తొలగించి మాజీ సిఎం ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయం విధితమే. దీంతో కవులు, కళాకారులు ఆందోళనలకు దిగటంతో అదే బస్టాండ్‌లో ఓ వైపు నిర్మించి అప్పటి టిడిపి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. ప్రముఖుల జయంతులు, వర్ధంతుల కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తామంటూ తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో కందుకూరిని విస్మరించటం విమర్శలకు దారితీసింది. ఇప్పటికైనా ప్రభుత్వం పునరా లోచించాలని, జిల్లా నుంచి సారథ్యం వహిస్తున్న మంత్రి కందుల దుర్గేష్ ఆ దిశగా ప్రయత్నం చేయాలని కవులు, కళాకారులు, రచయితలు, అభ్యుదయ వాదులు కోరుతున్నారు.

అగ్గి రగిలితే బుగ్గే

ఓ వైపు మండుతున్న ఎండలు మరో వైపు అగ్ని ప్రమాదాలు జిల్లా ప్రజలను కలవరానికి గురి చేస్తున్నాయి. గత వారం ప్రారంభంలో అనకాపల్లిలోని బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదం గురించి తెలిసిందే. ఈ ఘటనలో అక్కడికక్కడే పలువురు చనిపోగా, మరి కొందరు క్షతగాత్రులుగా మిగిలారు. ఈ ఘటన మరువక ముందే జిల్లాలోని చాగల్లు మండలం ఐ.పంగిడిలో బాణసంచా గోదాములో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవటంతో ప్రజలతో పాటు అధికార యంత్రాంగమూ ఉలిక్కిపడింది. అయితే ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి బాణసంచా తయారీ కేంద్రాలలో అమలు చేస్తున్న అగ్నిప్రమాద నియంత్రణకు చర్యలు చేపట్టాలి. అగ్నిమాపక శాఖలో సిబ్బంది కొరతను అధిగమిం చేందుకు చొరవ చూపించాలి. యంత్ర పరికరాలు అందుబాటులోకి తెచ్చి ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టడంతో పాటు అగ్నిమాపక వారోత్స వాలలో అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలి.

గోదారి గలగలలు

గంగపుత్రుల గోస

వేటనిషేదం నేపథ్యంలో ప్రభుత్వ భరోసా కోసం గంగ పుత్రులు ఆశగా ఎదురు చూస్తున్నారు. చేపల పునరుత్పత్తి కాలం నేపథ్యంలో సుమారు 60 రోజుల పాటు చేపల వేట నిషేదం గత కొన్నేళ్లుగా అమలవుతున్న విషయం విధితమే. అయితే వేటపై ఆధారపడి జీవించే కుటుంబాల కోసం నిర్వహించిన పోరాటాల నేపథ్యంలో ఎట్టకేలకు గత ప్రభుత్వాలు దిగొచ్చి బియ్యం, పప్పులు, ఇతర వంట సరుకులను అందించేవి. కాల క్రమంలో సరుకుల బదులుగా నగదు అందజేయటం ప్రారంభించిన పాలక ప్రభుత్వాలు క్రమేపీ కుటుంబాలకు భరోసాను దూరం చేస్తున్నాయి. గత ప్రభుత్వం రూ.10,000 బృతి అంటూ ప్రకటించి కొద్ది మందికి నగదు అందజేసి అర్హులకు సైతం మొండి చేయిచూపించింది. తాజాగా కూటమి ప్రభుత్వం రూ.20,000 ఇస్తామంటూ అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకూ ఎన్యుమరేషన్ ప్రక్రియకు సైతం శ్రీకారం చుట్టలేదు. ఈ నేపత్యంలో బృతిపై నీలినీడలు కమ్ముకున్నాయా..? అనే సందేహం గంగ పుత్రులలో వ్యక్తమవుతోంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సకాలంలో భరోసా అందించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

నేరాలు ఘోరాలు

పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి - అంబాజీపేట

పదో తరగతిలో ఫలితాలు ఎలా వస్తాయనో మనోవేదనకి గురై టెన్త్ విద్యార్థిని ఎవరూ లేని సమయంలో శనివారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఎస్ఐ కె.చిరంజీవి తెలిపారు. గంగలకుర్రు అంబేద్కర్ నగర్ కు చెందిన విద్యార్థిని తండ్రి ధర్మారావు కూలి పని చేసుకుంటుండగా, తల్లి ప్రయివేటు ఆస్పత్రి లో నర్స్ గా పని చేస్తుందన్నారు. తండ్రి కూలి పనికి వెళ్లిన సమయంలో ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని ప్రైవేటు ఆస్పత్రికి పంచనామాకి తరలించారన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని చదలాడ గ్రామంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తడాల కొండరాజులు(51) మృతి చెందాడని పోలీసులు తెలిపారు. చదలాడ గ్రామానికి చెందిన కొండరాజులు శనివారం ఉదయం చేలో పనిచేసేందుకు వెళ్లి సాయంత్రం తిరిగి వస్తుండగా అదే సమయంలో తిరుపతి గ్రామం నుంచి ఉలిమేశ్వరం వెడుతున్న వరి కోతలు కోసే ట్రాలీ ట్రాక్టర్ కొండరాజులును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ వి.మౌనిక పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని శృంగవరం గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు శనివారం దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 5400 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

నాటుసారాతో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని వికె.రాయపురం గ్రామంలో నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం జరిపిన దాడులలో గ్రామానికి చెందిన అజంగి వీరభద్రరావు సారా విక్రయిస్తుండగా అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టినట్లు ఎక్సైజ్ సిఐ కె.రామ్మోహనరావు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ ఎంవివి.కుమార్, వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

రాష్ట్ర స్థాయి 'ఇఎమ్‌డిపి' ఎక్స్‌పోకు పాలగుమ్మి విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

రామచంద్రపురంలో ఇటీవల జరిగిన జిల్లాస్థాయి ఇఎమ్‌డిపి ఎక్స్‌పో లో అమలాపురం మండలం పాలగుమ్మి జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. వీరు రాష్ట్రస్థాయి ఎక్స్‌పోకు ఎంపికయ్యారని హెచ్ఎం గుంట్రు వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ వీరు వరుసగా 3సార్లు జిల్లా స్థాయికి ఎంపికై హ్యాట్రిక్ సాధించి వరుసగా 2వసారి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని హెచ్ఎం తెలిపారు. కాలువలో దొరికే గుర్రపు డెక్కలతో వివిధ రకాల కళాకృతులు తయారు చేయడం, వాటితో కంపోస్టు తయారు చేసి సేంద్రియ పద్ధతులతో మంచి ఫలదాయం కాయించడం, పర్యా వరణం కలుషితం కాకుండా కాపాడడం వంటి ప్రాజెక్ట్ ను వీరు తయారు చేశారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా గైడ్ టీచర్ ఎబి.చంద్రావతి ఎస్ఎ(బిఎస్), విద్యార్థులు ఎస్-ఎల్‌వి.నాగేశ్వరరావు (9వ తరగతి), సిహెచ్.వెంకట రామ తేజ(9వ తరగతి)లను హెచ్ఎం, ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు, పాఠశాల సిబ్బంది సన్మానించారు. అలాగే సర్పంచ్ కుడి పూడి రామలక్ష్మి, ఎంపిటిసి సభ్యురాలు పాలగుమ్మి విజయ, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కాట్రు మురళీకృష్ణమోహన్, కమిటీ సభ్యులు వీరిని అభినందించారు.

పన్నుల వసూళ్లపై సమీక్ష

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పుర పాలక సంస్థలో వసూళ్లు అవుతున్న టాక్స్ లపై శనివారం నగర పంచాయతీ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాజమహేంద్రవరం పురపాలక శాఖ ప్రాంతీయ సంచాలకులు సిహెచ్.నాగ నరసింహారావు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రాపర్టీ టాక్స్, వాటర్, ట్రేడ్ లైసెన్స్, షాపు రూమ్స్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ప్రజా సమస్యల పరిస్కారం వేదిక ద్వారా వచ్చే సమస్యలు, లిక్విడ్, సాలిడ్ వేస్ట్ మానేజ్మెంట్ తదితర అంశాలపై సమీక్షించి వంద శాతం పన్నులు వసూళ్లు జరిగేలా పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సదస్సుకు ముందు ప్రాంతీయ సమాచాలకులకు నాగ నరసింహారావుకు నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ కమిషనర్ పి.రవివర్మ లు స్వాగతం పలికారు. ఈ సదస్సులో ఆరు మున్సిపల్ కమిషనర్లు, డిఇలు, ఎఇలు, మేనేజర్లు, ఆర్ఐ లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ మార్గం అనుసరణీయం

ప్రజాశక్తి - ఆలమూరు

చిన్ననాటి నుంచి సామాజిక వివక్షత ఎదుర్కొన్నా, అనేక ఇబ్బందులు పడినా, అద్భుతమైన ప్రతిభతో ప్రపంచ మేధావిగా ఎదిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గం అందరికీ అనుసరణీయమని ఆలమూరు ఎస్‌సి పేట ఎంపిపి పాఠశాల-2 ఉపాధ్యాయులు అన్నారు. శనివారం పాఠశాలలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు స్థానిక నాయకులు మోటూరి సత్యనారాయణ, జిల్లెళ్ళ సురేష్ బాబు స్వీట్లు, బిస్కెట్లు, డ్రింక్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు, విమర్శలు ఎదురైనా వాటిని దీటుగా ఎదుర్కోవాలన్నార. ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రతి విద్యార్థి ముందడుగు వేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో వికలాంగులను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వికలాంగులను అన్ని రంగాల్లోను ప్రోత్సాహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అమలాపురం ఎంపి గంటి హరీష్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా కార్యాలయాల ప్రాంగణం లోని ఎయిమ్స్ ఇంజినీరింగ్ ఆడిటోరియం హాలు నందుశనివారం సహిత విద్య జిల్లా కోఆర్డినేటర్ ఎంవివి.సత్యనారాయణ అధ్యక్షతన విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎంపీ హరీష్ మాదుర్, ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, డిఇఒ షేక్ సలీం బాషాలు ముఖ్య అతిధులుగా పాల్గొని 328 మంది విభిన్న ప్రతిభావంతుకు ఉపకరణాలను పంపిణీ చేశారు. కోఆర్డినేటర్ ఎంవివి.సత్యనారాయణ మాట్లాడుతూ సమగ్ర శిక్షా, అలింకో సంస్థలు సంయుక్త భాగస్వామ్యంతో ఉపకరణాలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, చెల్లి అశోక్, పి.జగ్గరాజు, తాడి నరసింహరావు, గుత్తుల సాయి, సమగ్ర శిక్షా సిఎంఒ బివివి.సుబ్రహ్మణ్యం, ఎఎంఒ పి.రాంబాబు, సమగ్ర శిక్షా కార్యాలయ సూపరింటెండెంట్ ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



జార్జిరెడ్డి వర్ధంతి సభలో మాట్లాడుతున్న నాయకులు

శాస్త్రీయ విద్యా సాధన కోసం పోరాడాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

శాస్త్రీయ విద్యా సాధనకై పోరాడుదామని, పిడిఎస్‌యు నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలో పిల్ల వారి మున్సిపల్ హైస్కూల్ లో కామ్రేడ్ జార్జి రెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు. జార్జి రెడ్డి చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీరామ్, అంబేద్కర్ కోనసీమ జిల్లా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు, రామకృష్ణ, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి.సిద్దు మాట్లాడుతూ జార్జి రెడ్డి 53వ వర్ధంతి సభలను ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా సభలు సదస్సులు జరపాలని పిడిఎస్‌యు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా కార్యక్రమం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు కరుపోతు నవీన్ కుమార్, ఐ. ఎంఎస్.సాయికుమార్, ఎ.సాయిసంతోష్, ఎస్‌కె.హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి 'గుడ్ సీడ్' సాయం

ప్రజాశక్తి - అమలాపురం



ఆర్థిక సాయంఅందజేస్తున్న గుడ్‌సీడ్ ఫౌండేషన్ సభ్యులు

అల్లవరం మండలం దేవగుప్తం, నల్లగుంట గ్రామానికి చెందిన పెనుమాల వీర వెంకట సత్యనారాయణకు రెండు కిడ్నీలు పాడై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచె రమణారావు కిడ్నీ బాధితుడు పెనుమాల వీర వెంకట సత్యనారాయణ వైద్యానికి ఆర్థిక సాయం అందించారు. శనివారం అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయం లో రమణారావు రూ. 15 వేల చెక్కు ను బాధితునికి అందజేశారు. కార్యక్రమంలో దాకారపు మహేష్, దడాల అంబేద్కర్, విప్పర్తి దుర్గాప్రసాద్, చిలకపాటి సతీష్, బొంతు చంటి,నెల్లి దుర్గాప్రసాద్, విప్పర్తి ప్రసాద్, బడుగు నరేష్, బండారు సుజన, దాకారపు జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బాల బాలాజీ స్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - మామిడికుదురు



ఆశీర్వచనం అందిస్తున్న అర్చకులు

అప్పనపల్లి బాల బాలాజీ స్వామిని శనివారం ఎపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు వారికి ఆలయ అర్చకులు ఆహ్వానం పలికి ప్రత్యేక అర్చనలను నిర్వహించి తీర్థ ప్రసాదాలు, .ఆశీర్వచనం అందజేశారని సహాయ కమిషనర్ ఎం సత్యనారాయణ రాజు తెలిపారు.

బాల బాలాజీ ఆదాయం రూ.2.75 లక్షలు

బాల బాలాజీ స్వామి ఆలయానికి శనివారం వివిధ విభాగాల ద్వారా రూ.2,75,319 ఆదాయం సమకూరిందని ఆలయ సహాయ కమిషనర్ తెలిపారు. ఇందులో శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.10,116 రూ నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.64,059 ఆదాయం సమకూరిందన్నారు. 5వేల మంది యాత్రికులు స్వామి వారిని దర్శనం చేసుకోగా, 2,200 మంది భక్తులు అన్న ప్రసాదము స్వీకరించారు అన్నారు.

కేశవస్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

ఆత్రేయపురం: స్వయంభు పుణ్యక్షేత్రం ర్యాలి జగన్మోహిని కేశవ, గోపాల స్వామి వార్లను శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి టి రాజశేఖర్ రావు దర్శించుకున్నారు. వీ రికి ముందుగా ఆలయ కార్య నిర్వహణ అధికారి భాగవతుల వెంకటరమణమూర్తి అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతోస్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనం, అర్చకులతో ఆశీర్వచనం చేయించి స్వామి వారి శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

మహనీయుడు జయంతిరావు

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు రేవు జయంతి రావు అని దళిత ఐక్యవేదిక అధ్యక్షులు డి.బి.లోక్ కొనియాడారు. ఎస్.యానాంకు చెందిన అంబేద్కర్ మెమోరియల్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రేవు జయంతి రావు ఐదో వర్ధంతిని శనివారం ఆ గ్రామంలో నిర్వహించారు. జయంతిరావు చిత్రపటానికి చల్లపల్లి సర్పంచ్ ఇసుకపట్ల జయమణి, ఐక్యవేదిక అధ్యక్షులు లోక్, కన్వీనర్ జంగా బాబురావు, ప్రధాన కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జయంతిరావు పేద ప్రజల సమస్యల పరిష్కారానికై అలుపెరగని కృషి చేసి అందరి మన్ననలు పొందారన్నారు. జయంతి రావుని స్ఫూర్తిగా తీసుకొని ఆయన కుమారుడు పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతిరావు ప్రజల కోసం పనిచేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ముత్తాబత్తుల శ్రీను, ఉడుము కిషోర్, పొలమూరి వెంకట రెడ్డి, రేవు నాగేశ్వరరావు, బూల దుర్గాప్రసాద్, రేవు ఎర్రబ్బాయి, స్వామి, నాగబాబు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



జయంతిరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దళిత నాయకులు



దోనిపాటి ప్రసాదరావును సత్కరిసున్న గ్రామస్తులు

ప్రసాదరావు దంపతుల సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

దోనిపాటి ప్రసాదరావు, బాలమ్మ దంపతుల సేవలు ఆదర్శనీయమని బిఎస్‌పి జాతీయ కార్యదర్శి డిబి.లోక్ అన్నారు. మునిపల్లి పంచాయతీ కోటుగట్టు దళితపేటలో మొట్టమొదటి డిగ్రీ చదివిన వ్యక్తిగా హైదరాబాద్ ఎజి ఆఫీసులో అధికారిగా ఉద్యోగం పొంది ప్రసాదరావు సేవలందించారు. ఎజి ఆఫీస్ రిటైర్డ్ ఉద్యోగి ప్రసాదరావు తన స్వగ్రామమైన మునిపల్లి కోటుగట్టుకు వచ్చారు. ఈ సందర్భంగా ప్రసాదరావును శనివారం ఆ గ్రామంలో గ్రామస్తులు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. గ్రామస్తులు మాట్లాడుతూ అప్పటి రోజుల్లో ఈ ప్రాంతం నుంచి దళితులు ఎవరైనా హైదరాబాద్ వెళ్లి ప్రసాదరావు ఇంట్లో ఆశ్రయం పొందే వారన్నారు. వారికి ఆశ్రయం ఇవ్వడమే కాకుండా వివిధ కంపెనీల్లో ఉద్యోగాల్లో చేర్పించేవారన్నారు. అలా ఎందరికో ప్రసాదరావు దంపతులు జీవనాధారం చూపించారన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దోనిపాటి రాంజీ,రాంబాబు, భాస్కరరావు, సత్యనారాయణ, సాదే రమణ తదితరులు పాల్గొన్నారు.

జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - యంత్రాంగం

జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా వారికి పలువురు అభినందనలు తెలిపారు.

మండపేట: జెఇఇ మెయిన్స్ 2025 ఫలితాల్లో మండపేట ఎంపిఎస్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు తమ సత్తా చాటారు. ఎంపిఎస్ విద్యార్థులు జి.గంగా భవాని ఆల్ ఇండియా స్థాయి లో 387 ర్యాంకు అలాగే కె. సంపత్ రెడ్డి ఆల్ ఇండియా స్థాయి లో 398 వ ర్యాంకు సాధించారు. లక్షల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీ పరీక్షలో ఎంపిఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులు జెఇఇ మెయిన్స్ లో ర్యాంక్ లు సాధించడం గర్వించదగ్గ విషయమని సంస్థ కరస్పాండెంట్ వల్లూరి చిన్నారావు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థిని జి.గంగా భవాని మాట్లాడుతూ తనకు శిక్షణ ఇచ్చిన ఎంపిఎస్ ఉపాధ్యాయులు, ప్రోత్సాహం అందజేసిన సంస్థ కరస్పాండెంట్ వల్లూరి చిన్నారావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ దేవళ్ళ సాయి గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

ఆలమూరు: మండలంలోని చెముడులంకకు చెందిన అడపా వీర వినోద్ జెఇఇ మెయిన్స్‌లో మండలంలోనే ప్రతిభను కనపరిచి ఆల్ ఇండియా స్థాయిలో 374వ ర్యాంకు సాధించాడు. ఇంటర్మీడియట్ రాజమహేంద్రవరంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలోను విద్యను అభ్యసించాడు. తల్లిదండ్రులు అడపా గోవిందు, నాగదేవి దంపతులు ఆనందం వ్యక్తం చేస్తూ రోజు కూలి పనులు చేసుకుంటూ వినోద్ ను చదివించినట్లుగా తెలిపారు. వినోద్ కు పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.



వినోద్, చెముడులంక



మండపేట ఎంపిఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులకు అభినందన

జెఇఇ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో మండలంలోని చెముడులంకకు చెందిన పేరూరి హేమ దుర్గా రామసురేష్ ఆల్ ఇండియా 1369వ ర్యాంకు సాధించాడు. ఇతని తల్లిదండ్రులు రవి, దేవి లు టైలరింగ్ పనిచేస్తూ కుమారుడిని చదివించారు. కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాసరావు, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జడ్‌పిటిసి సభ్యురాలు తోరాటి సీతామాలక్ష్మి, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ తదితరులు దుర్గా రామసురేష్‌కు అభినందనలు తెలిపారు.మండలంలోని సంధిపూడికి చెందిన తోట మోహన నాగ వీర వెంకటరాజు జేఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియా స్థాయిలో ఓపెన్ కేటగిరిలో 3557వ ర్యాంకు సాధించాడు. విద్యార్థి వెంకటరాజు పదో తరగతి రాజమహేంద్రవరం శ్రీచైతన్య మోడరన్ హైస్కూల్, ఇంటర్మీడియట్ విజయవాడలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించాడు. తల్లి భవానీ గ్రామ సర్పంచ్‌గా పదవి నిర్వహిస్తుండగా తండ్రి వెంకటేశ్వర్లు రాజకీయ, సామాజిక వేత్తగా సేవలు అందిస్తున్నారు. వెంకటరాజు, తల్లిదండ్రులను భవానీ, వెంకటేశ్వర్లును ప్రత్యేకంగా కలిసిన గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు అభినందించారు.

CHANGE OF NAME

I, MUSUNURI KANTHA RANI, W/o. Veera Venkata Satyanarayana, D.No. 5-156, Polina vari Street, Vangalapudi, Seethanagaram, E.G.District, A.P., PIN: 533287, I have changed my name from **MUSUNURI KANTA RANI** (Old Name) to **MUSUNURI KANTHA RANI** (New Name). Hence forth Iam being called **MUSUNURI KANTHA RANI,** W/o. Veera Venkata Satyanarayana, for all purpose.

గ్రామపంచాయతీ కార్యాలయం, ములగపూడి

టెండరు ప్రకటన

ఆ.క. నెం.01/2025

రౌతులపూడి మండలం, ములగపూడి గ్రామపంచాయతీకి 2025-26 సంIIనకు ఈ దిగువ సేవల వినియోగమునకు / సామాగ్రి సరఫరా చేయుటకు గాను సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు 28-04-2025వ తేదీన సోమవారం ఉదయం గంII 11.00ల వరకు టెండర్లు స్వీకరించబడును.

టెండరు షెడ్యూలు

వ.నెం.	పని వివరం	ధరావత్తు
1	గ్రామపంచాయతీ పారిశుద్ధ్యపు సేవలు - 4	రూ.500.00
2	గ్రామపంచాయతీనకు అవసరమగు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిలు మరియు పారిశుద్ధ్యపు పనిముట్లు వగైరా సరఫరా చేయుటకు	రూ.500.00
3	గ్రామపంచాయతీకి అవసరమగు మంచినీటి సరఫరా మరియు హ్యాండ్ బోర్లు సామాగ్రి సరఫరా	రూ.500.00
4	గ్రామపంచాయతీకి అవసరమగు వీధి లైట్లు (LED లైట్లు) విద్యుత్ విడిభాగములు సరఫరా చేయుటకు	రూ.500.00
5	బోర్ వెల్ ఆపరేటర్ - 1	రూ.500.00
6	వీధి దీపాలు రిపేరు చేయుటకు - 1	రూ.500.00

సం/- **టి.సత్యనారాయణ**
సర్పంచ్, గ్రామపంచాయితీ, ములగపూడి
రౌతులపూడి మండలం

సం/- **యమ్.శివబాబు**
పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ
ములగపూడి, రౌతులపూడి మండలం

విజయ్‌కుమార్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

వైసిపి యువజన విభాగం మండల అధ్యక్షునిగా గోపవరానికి చెందిన ఓగూరి విజయ్‌కుమార్ రెండోసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం విజయ్ కుమార్ ను అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఘనంగా సత్కరించారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ కొటుం లోవరాజు, వైసిపి నాయకులు నడింపల్లి వాసు రాజు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE V ADDITIONAL JUDICIAL FIRST CLASS MEGISTRATE COURT KAKINADA

O.S. No. 23/2025

Between :
BANK OF BARODA,
Jawahar Street Branch, Kakinada, Represented by its Authorized Signatory
Vijay Hemanth Saladi ...Plaintiff
and
1) M/s. Veerabhadra Mahila Shakthi Sangam, Rep. by its President Pinapothu Venkata Lakshmi
2) M/s.Veerabhadra Mahila Shakthi Sangam, Rep. by its Secretary Pemmadi Kanaka Mahalakshmi
3) Chekka Kanka Mahalakshmi
4) Dooda Durga
5) Maddi Sesha Ratnam
6) Chekka Rama Lakshmi
7) Gabu Naga Ratnam
8) Avanigadda Devi
9) Kamana Lakshmi
10) Tenkani Bhavani ...Defendants

పై నంబర్ కేసు O.S.No. 23 of 2025 లో కోర్టు వారి ఆర్డర్ ప్రకారము ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపినప్పటికీ మీరు అనగా 1,2,3,4,8 & 9 ప్రతివాదులు అందుకోని యెడల కోర్టు వారి ఆర్డర్ ప్రకారం మీకు ఈ పేపర్ ద్వారా పై కేసులో ది.28-04-2025 తేదీన వాయిదా ఉన్నదని తెలియపరచడమైనది. కావున **ది.28-04-2025 న, 10.30 నిమిషములకు** మీరు అనగా 1,2,3,4,8 & 9 ప్రతివాదులు స్వయంగా గాని లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గాని కోర్టులో హాజరై ఆక్షేపనలు ఉన్న యెడల తెలియపరచుకోవలెను. లేనియెడల మీ అనగా 1,2,3,4,8 & 9 ప్రతివాదుల పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

వక్కలంక సత్యనారాయణమూర్తి
P(V). వాణిశ్రీ, M(T).రాజశ్రీ, T.S. రత్నాకర్, అడ్వకేట్స్,
డో.నెం.7-9-29, సాంబమూర్తి వీధి,
రామారావుపేట, కాకినాడ.సెల్: 98490 12112

In the Honourable Deputy Registrar of Chits at Razole

Arbitration Claim Petition No. 332/2021

Between:
M/s. Shriram Chits Pvt. Ltd., Razole Branch, Rep. by its Divisional Manager / G.P.A. Holder ***...Disputant***
AND
Yadla Srinivasa Rao & Others ***...Opponents***

1st Opponent: Yadla Srinivasa Rao, S/o. Venkat Rama Rao, Hindu, aged 50 years, Hotel Business, R/o. D.No. 2-89, Bharamvari Street, Razole, Razole Mandal.

2nd Opponent: Junnuri Suresu Kumar, S/o. Satyanarayana Murthy, Hindu, aged 31 years, Technical Assistant (MGNRGS), Rural Development Service, O/o. M.P.D.O. Office, Mamidikuduru, Mamidikuduru Mandal.

3rd Opponent: Challapu Venkata Mohana Babu Rao, S/o. Satyanarayana, Hindu, aged 56 years, Foreman grade-1, APEPDCL Ltd., Amalapuram, O/o. DEE Office, APEPDCL, Amalapuram, Amalapuram Mandal.

4th Opponent: Yadla Rama Murthy, S/o. Venkata Rama Rao, Hindu, aged 55 years, Hotel Business, R/o. D.No. 2-89, Bharamvari Street, Razole, Razole Mandal. ***...Opponents***

నోటీసు

పై నెంబరు డిస్‌ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 4,94,908/-లు** కొరకు క్లయిమ్ పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు డిస్‌ప్యూట్ నందు అపోనెంట్స్ 1 నుండి 4 యొక్క హాజరు నిమిత్తం ది. 22-4-2025వ తేదీన వాయిదా అయి వున్నది. కావున **ది. 22-4-2025వ తేదీ ఉదయం గంII 11.00 నిIIల** లగాయితు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షముగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

By Order of Deputy Registrar of Chits
KAKINADA

In the Honourable Deputy Registrar of Chits at Razole

Arbitration Claim Petition No. 333/2021

Between:
M/s. Shriram Chits Pvt. Ltd., Razole Branch, Rep. by its Divisional Manager / G.P.A. Holder ***...Disputant***
AND
Yadla Srinivasa Rao & Others ***...Opponents***

1st Opponent: Yadla Srinivasa Rao, S/o. Venkat Rama Rao, Hindu, aged 50 years, Hotel Business, R/o. D.No. 2-89, Bharamvari Street, Razole, Razole Mandal.

2nd Opponent: Junnuri Suresu Kumar, S/o. Satyanarayana Murthy, Hindu, aged 31 years, Technical Assistant (MGNRGS), Rural Development Service, O/o. M.P.D.O. Office, Mamidikuduru, Mamidikuduru Mandal.

3rd Opponent: Yadla Rama Munush Kumar, S/o. Srinivasa Rao, Hindu, aged 30 years, Hotel Business, R/o. D.No. 2-89, Bharamvari Street, Razole, Razole Mandal.

4th Opponent: Yadla Rama Murthy, S/o. Venkata Rama Rao, Hindu, aged 55 years, Hotel Business, R/o. D.No. 2-89, Bharamvari Street, Razole, Razole Mandal. ***...Opponents***

నోటీసు

పై నెంబరు డిస్‌ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 4,91,132/-లు** కొరకు క్లయిమ్ పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు డిస్‌ప్యూట్ నందు అపోనెంట్స్ నుండి మీ యొక్క హాజరు నిమిత్తం ది. 22-4-2025వ తేదీన వాయిదా అయి వున్నది. కావున **ది. 22-4-2025వ తేదీ ఉదయం గంII 11.00 నిIIల** లగాయితు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షముగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

By Order of Deputy Registrar of Chits
KAKINADA

మహారాజశ్రీ 7వ అడిషనల్ డిస్ట్రిక్టు జడ్జి, పెద్దాపురం వారి కోర్టులో

G.W.O.P. 3/2025

(In the matter of estate of the minor Adapa Kavya Shanmukha, aged 15 years)

Between:
(1) Adapa Lakshmi Rajani, W/o. late Venkata Prasad, House wife, Hindu, aged 44 years, D.No. 67-4-4, Mallipudi Street, Ashok Nagar, Gandhi Nagar Post, Kakinada Urban.
(2) Adapa Kavya Shanmukha, D/o. late Venkata Prasad, Student, Hindu, aged 15 years, D.No. 67-4-4, Mallipudi Street, Ashok Nagar, Gandhi Nagar Post, Kakinada Urban. ***...Petitioners 1 & 2***
AND
Nil ***...Respondents***

పై నంబరు పిటీషనులో 2వ పిటీషనరు మైనరు అయినందున సదరు మైనరు తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ఆమె చదువు అభివృద్ధి నిమిత్తము విక్రయపరచుటకు గాను సదరు మైనరు 2వ పిటీషనరు తల్లిగారైన 1వ పిటీషనరు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని విక్రయపరచుటకు గాను అర్హత కలిపించవలసినదిగా కోరుచూ పై నంబరు పిటీషను దాఖలు చేసియున్నందున సదరు విషయమై ఎవరికైననూ అభ్యంతరములు ఉన్న యెడల **ది. 23-04-2025వ తేదీన ఉదయం 10.30 నిIIలకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియపరచుకొనవలెను. ఇందు విషయమై యావన్మందికి తెలియపరచడమైనది.

షెడ్యూలు

Kakinada District, Gandepalli Mandal, Rajanagaram Sub REgistry, Murari Village and Panchayat, Zeroiti Dry Land of an extent of Ac. 0.20 cents or 0.081 hectares on the East of Ac. 0.40 cents in the middle of Ac. 0.86 cents out of full extent of Ac. 7.21 cents within the following boundaries.

EAST: Land of Vegula Satyanarayana, **SOUTH:** Land of Jogi Veerababu. **WEST:** Land of Adapa Lakshmi Rajani, **NORTH:** Land of Koduri Raja Saraswathi.

B.V.S.T.RAMA RAO
Advocate
Rajamahendravaram